ESHAGNA
ఛానల్‌కి సంబంధించిన Pvt Ltd ( Broadcasting ), MSME , Trademark , Food License (Fssai) , ISI License , RNI , Trust (12A-80G), రిజిస్ట్రేషన్ చేయబడును
RTMP సర్వర్ KEY, E పేపర్ వెబ్సైట్, న్యూస్ వెబ్సైట్ చేయబడును.

Registered No : APTEL/25/A1201

# గాయత్రి వార్తలు

జాతీయ తెలుగు దిన పత్రిక



విలేకరులు కావలెను
గాయత్రి వార్తలు జాతీయ తెలుగు దినపత్రికలో ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాలలో పనిచేయుటకు ఆసక్తి గల విలేకరులు కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
యం. నాగేశ్వర రావు
ఎడిటర్ గాయత్రి వార్తలు
సెల్: 73860 45673

PUBLISHED FROM : DELHI - MAHARASHTRA - ANDHRA PRADESH - TELANGANA - KARNATAKA - TAMILANADU - GOA - LOCKNOW - EDITOR : M. NAGESWARARAO

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ ఆదివారం 26-10-2025 సంపుటి : 1 సంచిక :129 ఎడిటర్ : యం నాగేశ్వరరావు పేజీలు : 4 వెల రు : 2/-

## కెనడా చీటింగ్ చేసింది..వాణిజ్య చర్చలన్నీ ఆపేస్తున్నా

కెనడాపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మండిపడ్డారు. ఆ దేశం చీటింగ్ చేస్తోందని, తన సుంకాలపై అమెరికా సుప్రీంకోర్టు తీర్పును అక్రమంగా ప్రభావితం చేసేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపించారు



కెనడాపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మండిపడ్డారు. ఆ దేశం చీటింగ్ చేస్తోందని, తన సుంకాలపై అమెరికా సుప్రీంకోర్టు తీర్పును అక్రమంగా ప్రభావితం మిగతా 2లో

## భారత్ ఒక గొప్ప ప్రజాస్వామ్య దేశం..

ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యంగా భారత్ ఆదర్శమని మరియా మచాడో వ్యాఖ్య

స్వేచ్ఛాయుత వెనిజులాలో ప్రధాని మోదీకి ఆతిథ్యం ఇవ్వాలని ఉందని వెల్లడి



ఈ ఏడాది (2025) నోబెల్ శాంతి బహుమతి గ్రహీత, వెనిజులా ప్రజాస్వామ్య ఉద్యమకారిణి మరియా కొరినా మచాడో భారత్‌పై ప్రశంసల వర్షం కురిపించారు. మిగతా 2లో

## కరీబియన్ జలాల్లో అమెరికా మళ్లీ దాడి

ఆరుగురు మృతి.. వెనిజులా డ్రగ్స్ ముఠా సభ్యులన్న హెగ్సెత్

కరీబియన్ సముద్ర జలాల్లో డ్రగ్స్ సరఫరా చేస్తున్న ఓ బోటుపై చేపట్టిన వైమానిక దాడిలో ఆరుగురు చనిపోయారని అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్ తెలిపారు.



వాషింగ్టన్: కరీబియన్ సముద్ర జలాల్లో డ్రగ్స్ సరఫరా చేస్తున్న ఓ బోటుపై చేపట్టిన వైమానిక దాడిలో ఆరుగురు చనిపోయారని అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్ తెలిపారు. మిగతా 2లో

## కడియం నర్సరీలకు నిరంతర విద్యుత్ అందించాం



- వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కడియం నర్సరీలకు తొమ్మిది గంటల నిరంతర విద్యుత్ అందించామని ఆ పార్టీ తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస్ వేణుగోపాలకృష్ణ అన్నారు.
- పార్టీ ఆధ్వర్యంలో రాజమండ్రి రూరల్ నియోజకవర్గంలోని కడియం మండలం మాధవరాయుడు పాలెం గ్రామంలో జరిగిన రచ్చబండ, కోటి సంతకాల సేకరణ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. మిగతా 2లో

## అంగుళం కబ్జా చేసినా వెంటనే

# చర్యలు తీసుకోండి

అడవులను రక్షించుకునే విషయంలో రాజకీయలకు, రాజీకి తావుండదు.

అడవులు జాతి సంపద, ప్రతి అంగుళం అమూల్యం అని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు.

అటవీ శాఖ క్షేత్ర స్థాయి సిబ్బంది, అధికారులు కూడా అటవీ భూములను రక్షించే విషయంలో పకడ్బందీ వ్యూహంతో ముందుకు వెళ్లాలని సూచించారు.

అటవీ శాఖ సిబ్బంది కొరతను అధిగమించడానికి ఉన్న మార్గాలను కేబినెట్ ముందుంచామన్నారు.

నియామకంలో ఎలాంటి సిఫార్సులకు తావివ్వొద్దన్నారు.

విధి నిర్వహణలో ఉన్న అధికారులను ఇబ్బందిపెట్టినా, దాడులకు పాల్పడినా అది ఏ స్థాయి వ్యక్తులైనా వారిని ఉపేక్షించం అన్నారు.

రాష్ట్రవ్యాప్తంగా 22 శాతం భూ భాగంలో నోటిఫై చేసిన అడవులు ఉన్నాయని పేర్కొన్నారు.

**అడవుల రక్షణకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యం**

**అడవుల పరిరక్షణలో రాజకీయాలకు తావుండదు**

**అడవుల రక్షణకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోంది.**

అడవులు జాతి సంపద అని, ప్రతి అంగుళం అమూల్యమైనదని తెలిపారు.అడవుల రక్షణ విషయంలో సీఎం చంద్రబాబు నాయుడు మార్గదర్శకం చేస్తున్నారని పవన్ కల్యాణ్ అన్నారు.



అడవుల రక్షణకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్య మిస్తోంది. అడవులను రక్షించుకునే విషయంలో రాజకీయలకు, రాజీకి తావుండదు. అడవులు జాతి సంపద, ప్రతి అంగుళం అమూల్యం అని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు.అటవీ శాఖ క్షేత్ర స్థాయి సిబ్బంది, అధికారులు కూడా మిగతా 2లో

## ఆంధ్రప్రదేశ్‌కు ఉపయోగపడే భాగస్వామ్యాలుగా మారతాయి



- రాష్ట్రానికి భారీగా పెట్టుబడులను తీసుకురావడమే లక్ష్యంగా మంత్రి నారా లోకేష్ విదేశీ పర్యటన కొనసాగింది.
- ఏడు రోజుల పాటు ఆస్ట్రేలియాలో పర్యటించిన లోకేష్..
- వివిధ సంస్థలు, యూనివర్సిటీల ప్రతినిధులతో సమావేశమయ్యారు. మిగతా 2లో

## ఆఖరికి దీనిపైనా వైసీపీ ఫేక్ ప్రచారం చేస్తోంది

**వైసీపీ శవ రాజకీయాలు చేస్తోంది**

ప్రమాదానికి గురైన బస్సుకు 2027 వరకు పర్మిట్ ఉందని వెల్లడి

అసలు పత్రాలను మీడియాకు చూపించిన మంత్రిద

కర్నూలు జిల్లాలో జరిగిన ఘోర బస్సు ప్రమాదంపై ప్రతిపక్ష వైసీపీ నీచ రాజకీయాలు చేస్తోందని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు.



కర్నూలు జిల్లాలో జరిగిన ఘోర బస్సు ప్రమాదంపై ప్రతిపక్ష వైసీపీ నీచ రాజకీయాలు చేస్తోందని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. మిగతా 2లో

## ఉగ్ర బాధితులను, కారకులను ఒకే గాటన కట్టరాదు



ఉగ్రవాదులను కాపాడేందుకు ప్రయత్నాలు

సంస్కరణలను చేపట్టకుంటే ఐరాస వృథా

విదేశాంగ మంత్రి జై శంకర్ స్పష్టీకరణ

న్యూఢిల్లీ: కశ్మీర్‌లోని పహల్గాంలో ఉగ్రదాడికి కారకులైన వారిని రక్షించేందుకు ఐరాస భద్రతా మండలిలో జరిగిన ప్రయత్నాలను విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ మరోసారి ఎండగట్టారు. వ్యూహం పేరుతో ఉగ్రదాడి బాధ్యులను, కారకులను ఒకే గాటన కట్టడం సరికాదని పేర్కొన్నారు. మిగతా 2లో

## 'అదానీ పేరు ఎందుకు చెప్పడం లేదు?'

**ఎన్ని ఉద్యోగాలు వస్తాయో చెప్పాలి**

తమ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వాస్తవాలు మాట్లాడతూ ఉంటే తట్టుకోలేక మంత్రుల పిచ్చి మాటలు మాట్లాడుతున్నారని వైఎస్సార్‌సీపీ నేత మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ మండిపడ్డారు.

వైఎస్ జగన్ పత్రికా సమావేశంతో ప్రజలకు వాస్తవాల తెలుస్తున్నాయన్నారు.



విశాఖ: తమ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వాస్తవాలు మాట్లాడతూ ఉంటే తట్టుకోలేక మంత్రుల పిచ్చి మాటలు మాట్లాడుతున్నారని వైఎస్సార్‌సీపీ నేత మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ మండిపడ్డారు. మిగతా 2లో

## మంత్రుల మధ్య వాటాల గొడవలను సీఎం సెటిల్ చేస్తున్నారు



- ఇందిరమ్మ రాజ్యంలో అవినీతి పెరిగిపోయిందన్న వేముల
- రోడ్ల టెండర్లలో రూ.8 వేల కోట్ల భారీ కుంభకోణం జరిగిందని ఆరోపణ
- హ్యామ్ టెండర్లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతి, కుంభకోణాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారిందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. 'ఇందిరమ్మ రాజ్యం'లో రోజుకో అవినీతి, పూటకో కుంభకోణం బయటపడుతోందని ఆయన తీవ్రంగా విమర్శించారు. మిగతా 2లో

## మున్సిపాలిటీలకు

# రూ.2,780 కోట్లు

రూ. 2,780 కోట్లు మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వం

రాష్ట్రవ్యాప్తంగా 138 పురపాలక సంఘాల్లో 2,432 పనులకు ఆమోదం

వెంటనే టెండర్లు పిలవాలని అధికారులకు సీఎం రేవంత్ ఆదేశం

138 మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో 2,432 పనులకు ఆమోదం..

కొత్త మున్సిపాలిటీలకు రూ. 15 కోట్లు..

రాష్ట్రంలోని మున్సిపాలిటీ ల్లో అభివృద్ధి పనులు చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం భారీగా నిధులు విడుదల చేసింది

ఒకే సారి రూ. 2,780 కోట్లు విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీచేసింది.

ఈ నిధులను తెలంగాణ కోర్ అర్బన్ సిటీ మినహాయించి.. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 138 మున్సిపాలిటీలు, కొత్తగా ఏర్పాటైన కార్పొరేషన్లలో ఖర్చు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు.

కొత్త మున్సిపాలిటీలు, కొత్త గ్రామాలు విలీనమైన మున్సిపాలిటీల్లో పనులకు ప్రాధాన్యమివ్వాలని సూచించారు.

మున్సిపాలిటీలకు ఒక్కోదానికి రూ.15 కోట్లు, కొత్త కార్పొరేషన్లకు రూ.30 కోట్లు, గ్రామాలను విలీనం చేసిన మున్సిపాలిటీలకు రూ.20 కోట్ల చొప్పున వెంటనే పంపిణీ చేయాలని తెలిపారు.

**నిధులు విడుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వం**

**కొత్త మున్సిపల్ కార్పొరేషన్లకు రూ.30 కోట్లు**

**వెంటనే టెండర్లు పిలిచి పనులు చేపట్టాలని సీఎం ఆదేశం**

**ప్రాధాన్యతా క్రమంలో పనులు..**



ఇప్పటికే ఉన్న మున్సిపాలిటీల విస్తరణతోపాటు కొత్తగా ఏర్పడిన మున్సిపాలిటీలన్నింటిలో అభివృద్ధి పనులు చేపట్టాలని సీఎం సూచించారు. రాష్ట్ర బడ్జెట్‌లో పొందుపరిచిన నగరాభివృద్ధి నిధులతోపాటు పట్టణ మౌలిక సదుపాయాల అభివృద్ధి నిధి నుంచి ఈ నిధులను మంజూరు చేశారు.

రాష్ట్రంలోని మున్సిపాలిటీ ల్లో అభివృద్ధి పనులు చేపట్టేందుకు రాష్ట్ర ప్రభు త్వం భారీగా నిధులు విడుదల చేసింది. ఒకే సారి రూ. 2,780 కోట్లు విడుదల చేస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీచేసింది. ఈ నిధులను తెలంగాణ కోర్ అర్బన్ సిటీ మినహాయించి.. మిగతా 2లో

## 15 నెలల్లో వెయ్యి ఎకరాలు కాపాడాం



- ప్రజల్లో అవగాహన వచ్చినప్పుడే పరిస్థితుల్లో మార్పు వస్తుందని హైడ్రా కమిషనర్ ఏవీ.రంగనాథ్ అన్నారు.
- 'హైడ్రాను ఎందుకు ఏర్పాటు చేశారు..హైడ్రా ఏం చేస్తుందనే విషయమై' ఇప్పుడు అందరిలో అవగాహన వచ్చిందని అన్నారు.
- సాంస్కృతిక వారసత్వ పరిరక్షణతో పాటు.. పర్యావరణ పరిరక్షణకు ఐక్యరాజ్యసమితి పెద్ద పీట వేస్తుందని అన్నారు.

ప్రజల్లో అవగాహన వచ్చినప్పుడే పరిస్థితుల్లో మార్పు వస్తుందని హైడ్రా కమిషనర్ ఏవీ.రంగనాథ్ అన్నారు. 'హైడ్రాను ఎందుకు ఏర్పాటు చేశారు..హైడ్రా ఏం చేస్తుందనే విషయమై' ఇప్పుడు అందరిలో అవగాహన వచ్చిందని అన్నారు. మిగతా 2లో

## కెనడా చీటింగ్ చేసింది..వాణిజ్య చర్చలన్నీ ఆపేస్తున్నా

చేసేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపించారు.ఇటీవల ఒంటారియో ప్రభుత్వం ఒక అడ్వర్‌టైజ్‌మెంట్ విడుదల చేసింది. దీనిలో సుంకాలపై యూఎస్ మాజీ అధ్యక్షుడు రొనాల్డ్ రీగన్ చేసిన వ్యాఖ్యలను చూపించారు. ఆయన అధికారంలో ఉండగా జరిపిన ఒక రేడియో కార్యక్రమంలో మాట్లాడుతూ.. 'విదేశీ దిగుమతులపై సుంకాలు వేయడమనేది దేశభక్తితో తీసుకునే నిర్ణయంలా ఉంటుంది. కానీ అది కేవలం స్వల్పకాలమే ఉపయోగపడుతుంది. దీర్ఘకాలంలో ఈ సుంకాలు ప్రతి అమెరికన్ పనివాడిపై, వినియోగదాడిపై భారంగా మారతాయి' అని రీగన్ అన్నారు.ఈ వ్యాఖ్యలను తమ యాడ్‌లో ఒంటారియో ప్రభుత్వం ఉపయోగించుకుంది. దీనిపై మండిపడిన ట్రంప్.. 'కెనడా చీటింగ్ చేస్తూ అడ్డంగా దొరికిపోయింది. రొనాల్డ్ రీగన్‌కు సుంకాలంటే ఇష్టం లేదంటూ తప్పుడు యాడ్ వేశారు. దేశం కోసం, దేశభద్రత కోసం వేసే సుంకాలను ఆయన ఎప్పుడూ ప్రోత్సహించారు' అని ప్రకటించారు. అంతర్జాతీయంగా ట్రంప్ విధించిన సుంకాలపై నవంబరు 5న యూఎస్ సుప్రీంకోర్టు తీర్పు వెలువరించాల్సి ఉంది. ఇలాంటి సమయంలో ఈ తీర్పును ప్రభావితం చేసేందుకే కెనడా ఈ యాడ్ వేసిందని ట్రంప్ ఆరోపించారు.దీంతో ఆగ్రహించిన ఆయన.. కెనడాతో వాణిజ్య చర్చలన్నీ నిలిపివేస్తున్నట్లు ప్రకించారు. ఇదే సమయంలో రొనాల్డ్ రీగన్ మాటలను ఉపయోగించుకునేందుకు ఒంటారియో ప్రభుత్వం తమ పర్మిషన్ తీసుకోలేదని ది రొనాల్డ్ రీగన్ ప్రెసిడెన్షియల్ ఫౌండేషన్ పేర్కొంది. ఆయన మాటలను వక్రీకరిస్తూ ఈ యాడ్ చేశారని విమర్శించింది. కాగా, ఈ విమర్శలపై స్పందించిన ఒంటారియో ప్రీమియర్ డాగ్ ఫోర్డ్.. 'ప్రెసిడెంట్ ట్రంప్ మా యాడ్ గురించి విన్నారని తెలిసింది. ఆయనకు కచ్చితంగా ఇది నచ్చి ఉండదు' అంటూ ఎద్దేవా చేశారు.

## భారత్ ఒక గొప్ప ప్రజాస్వామ్య దేశం..

భారత్ ఒక 'గొప్ప ప్రజాస్వామ్యం' అని, ప్రపంచంలోని అనేక దేశాలకు 'ఒక ఉదాహరణ' అని ఆమె కొనియాడారు. వెనిజులాలో ప్రజాస్వామ్యం పునరుద్ధరింపబడిన తర్వాత భారత్‌తో అన్ని రంగాల్లో సంబంధాలను బలోపేతం చేసుకోవడానికి సిద్ధంగా ఉన్నామని, భారత్ తమకు గొప్ప మిత్రదేశం కాగలదని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. త్వరలోనే ప్రధాని నరేంద్ర మోదీతో మాట్లాడాలని ఆశిస్తున్నానని, స్వేచ్ఛాయుత వెనిజులాలో ఆయనకు ఆతిథ్యం ఇవ్వాలనుకుంటున్నానని తెలిపారు.గత 15 నెలలుగా అజ్ఞాతంలో ఉన్న ఆమె 'టైమ్స్ నౌ' వార్తా సంస్థకు ఇచ్చిన ఒక ప్రత్యేక ఇంటర్వ్యూలో ఈ వ్యాఖ్యలు చేశారు. "ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యంగా భారత్ ఎన్నో దేశాలకు, తరాలకు ఆదర్శంగా నిలిచింది. ఇది చాలా గొప్ప విషయం. ప్రజాస్వామ్యాన్ని ఎప్పుడూ తేలికగా తీసుకోకూడదు, దానిని నిరంతరం బలోపేతం చేసుకోవాలి. ప్రపంచంలోని ఎన్నో దేశాలు మీ వైపు చూస్తున్నాయి" అని ఆమె అన్నారు. తాను భారత్‌ను మనస్ఫూర్తిగా ఆరాధిస్తానని, తన కుమార్తె కొన్ని నెలల క్రితమే భారత్‌ను సందర్శించిందని, అక్కడి సంస్కృతిని ఎంతో ఇష్టపడిందని ఆమె చెప్పారు. మహాత్ముడి అహింసాయుత పోరాటం తనకు స్ఫూర్తినిచ్చిందని, శాంతియుతంగా ఉండటం బలహీనత కాదని గాంధీ ప్రపంచానికి చాటిచెప్పారని ఆమె పేర్కొన్నారు.

## కరీబియన్ జలాల్లో అమెరికా మళ్లీ దాడి

వీరంతా వెనిజులా జైలు నుంచి నడుస్తున్న ట్రెన్ డె అరాగ్వా గ్యాంగ్‌కు చెందిన వారేనన్నారు. ఈ ప్రాంతంలోని నార్కో టెర్రరిస్ట్ డ్రగ్స్ రవాణాదారులను అల్‌ఖైదా ఉగ్రవాదులుగానే భావిస్తామన్నారు. వారిని వెంటాడి వేటాడి చంపుతామని హెగ్సెత్ హెచ్చరించారు. తాజా ఘటనతో సెప్టెంబర్ నుంచి ఆ ప్రాంతంలో అమెరికా చేపట్టిన దాడుల్లో చనిపోయిన వారి సంఖ్య 43కు చేరుకుంది. ఇలా ఉండగా, దక్షిణ అమెరికా ప్రాంతంలోకి విమాన వాహక నౌకను పంపిస్తున్నట్లు రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్ తెలిపారు. అమెరికా సైనిక సూపర్‌సోనిక్ హెవీ బాంబర్లు రెండు వెనిజులా తీరం వెంబడి చక్కర్లు కొట్టాయి. కరీబియన్ సముద్రం, వెనిజులా తీర వెంబడి అమెరికా బలగాల అసాధారణ మోహరింపులపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అమెరికాలో నార్కో టెర్రరిజమ్ ఆరోపణలను ఎదుర్కొంటున్న వెనిజులా అధ్యక్షుడు నికొలస్ మదురోను గద్దె దించే లక్ష్యంతోనే ఇవన్నీ చోటుచేసుకుంటున్నట్లు ఊహాగానాలు మొదలయ్యాయి. డ్రగ్స్ రవాణా ఒక కారణం మాత్రమే కాగా, ఆయా దేశాలను బెదిరించి దారికి తెచ్చుకోవడమే అమెరికా అసలు లక్ష్యమని పరిశీలకులు అంటున్నారు.

## మంత్రుల మధ్య వాటాల గొడవలను సీఎం సెటిల్ చేస్తున్నారు

హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో శనివారం ఆయన ఇతర నేతలతో కలిసి మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో హైబ్రిడ్ యాన్యుటీ మోడ్ (హ్యామ్) పద్ధతిలో చేపడుతున్న రోడ్ల టెండర్లలో దాదాపు రూ.8 వేల కోట్ల భారీ కుంభకోణం జరుగుతోందని ఆయన ఆరోపించారు.మంత్రుల మధ్య వాటాల కోసం గొడవలు జరుగుతున్నాయని, ఒక టెండర్ విషయంలో ఇద్దరు మంత్రులకు ముఖ్యమంత్రే స్వయంగా వాటాలు పంచి సెటిల్‌మెంట్ చేశారని ప్రశాంత్ రెడ్డి ధ్వజమెత్తారు. డెక్కన్ సిమెంట్స్ కంపెనీని బెదిరించిన ఘటనలోనూ, మద్యం సీసాల హెూలోగ్రాం కుంభకోణంలోనూ ముఖ్యమంత్రి పాత్ర ఉందని ఆరోపించారు. అవినీతి, ముడుపుల విషయంలో మంత్రులు రోజూ గొడవ పడుతున్నారని, దీంతో ఇందిరమ్మ రాజ్యం కుంభకోణాల నిలయంగా మారిందని విమర్శించారు.హ్యామ్ టెండర్ల గురించి వివరిస్తూ.. 'కేవలం రూ.9 వేల కోట్లతో పూర్తయ్యే పనులకు రూ.17 వేల కోట్లకు టెండర్లు పిలిచారు. ఇందులో రూ.8 వేల కోట్ల ప్రజాధనాన్ని లూటీ చేస్తున్నారు. సీఆర్ఎఫ్ నిధుల కింద కిలోమీటర్‌కు రూ.1.75 కోట్లు ఖర్చవుతుంటే, హ్యామ్ కింద కిలోమీటర్‌కు రూ.3.30 కోట్లు ఎలా ఖర్చవుతుంది? పది రోజుల తేడాలో ఇచ్చిన రెండు జీవోలలో ఇంత తేడా ఎందుకుంది?" అని ఆయన ప్రశ్నించారు.

## 15 నెలల్లో వెయ్యి ఎకరాలు కాపాడాం

ఇంటర్నేషనల్ కమిషన్ ఆఫ్ కల్చర్ అండ్ డిప్లమాటిక్ రిలేషన్స్ ఆధ్వర్యంలో యునైటెడ్ నేషన్స్ డే ను పురస్కరించుకుని 'మారుతున్న ప్రపంచ పరిస్థితుల్లో యునైటెడ్ నేషన్స్ సెక్యూరిటీ కౌన్సిల్‌లో సంస్కరణల అవసరం' అనే అంశంపై గ్రీన్ పార్కు హెూటల్‌లో జరిగిన సదస్సులో హైడ్రా కమిషనర్ ఏవీ.రంగనాథ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. సాంస్కృతిక వారసత్వ పరిరక్షణతో పాటు.. పర్యావరణ పరిరక్షణకు ఐక్యరాజ్యసమితి పెద్ద పీట వేస్తుందని అన్నారు. ఆ దిశగా నగరంలో మెరుగైన జీవన విధానాలు పెంపొందించేందుకు హైడ్రా పని చేస్తోందని చెప్పారు. ఆ క్రమంలోనే ఆక్రమణల తొలగింపు.. చెరువుల పునరుద్ధరణ కార్యక్రమాలను పెద్దయెత్తున చేపట్టామని అన్నారు. ఇటీవల హైడ్రా వార్షికోత్సవాలు సందర్భంగా ఏర్పాటు చేసిన విజ్ఞాన ప్రదర్శనలో నాలుగైదు తరగతు విద్యార్థులు కూడా చెరువు ఎఫ్‌టీఎల్(ఫుల్ ట్యాంక్ లెవెల్), బఫర్ జోన్ల గురించి వివరించిన తీరే హైడ్రా పట్ల ప్రజల్లో అవగాహన వచ్చిందనడానికి నిదర్శనమన్నారు.

## కడియం నర్సరీలకు నిరంతర విద్యుత్ అందించాం

వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కడియం నర్సరీలకు తొమ్మిది గంటల నిరంతర విద్యుత్ అందించామని ఆ పార్టీ తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస్ వేణుగోపాలకృష్ణ అన్నారు.పార్టీ ఆధ్వర్యంలో రాజమండ్రి రూరల్ నియోజకవర్గంలోని కడియం మండలం మాధవరాయుడు పాలెం గ్రామంలో జరిగిన రచ్చబండ, కోటి సంతకాల సేకరణ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. పార్టీ గ్రామ ఇంచార్జి సంగీత వెంకటేశ్వర రావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో చెల్లుబోయిన శ్రీనివాస్ వేణుగోపాలకృష్ణ మాట్లాడుతూ కడియం మండలం నర్సరీల ద్వారా దేశమంతా ఖ్యాతి గడించిందన్నారు. వైయస్ జగన్ ముఖ్యమంత్రిగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పాలనలో తొమ్మిది గంటల నిరంతర విద్యుత్ సరఫరా చేయడం వల్లే అది సాకారమైందన్నారు. ప్రస్తుత ప్రభుత్వ పాలనలో పగలు నాలుగు గంటలు, రాత్రి మూడు గంటల చొప్పున కేవలం ఏడు గంటలు మాత్రమే విద్యుత్ సరఫరా చేస్తోందని ఆరోపించారు.అంతేకాకుండా వైయస్ఆర్ సీపీ అధికారంలో ఉన్నప్పుడు రాజమండ్రిలో ప్రభుత్వ మెడికల్ కాలేజీ నిర్మాణం జరిగిందన్నారు.

## ఆంధ్రప్రదేశ్‌కు ఉపయోగపడే భాగస్వామ్యాలుగా మారతాయి

రాష్ట్రానికి భారీగా పెట్టుబడులను తీసుకురావడమే లక్ష్యంగా మంత్రి నారా లోకేష్ విదేశీ పర్యటన కొనసాగింది. ఏడు రోజుల పాటు ఆస్ట్రేలియాలో పర్యటించిన లోకేష్.. వివిధ సంస్థలు, యూనివర్సిటీల ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఏపీలో పెట్టుబడులు పెట్టాలంటూ ఆహ్వానించారు. ఇక నేటితో లోకేష్ ఆస్ట్రేలియా పర్యటన ముగిసింది. దీనిపై మంత్రి సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. ఆస్ట్రేలియా పర్యటనపై పలు ఆసక్తికర విషయాలు తెలియజేశారు. యూనివర్సిటీలు, ప్రముఖ పరిశ్రమల ప్రతినిధులను కలిశానని... ఎన్నో విషయాలను నేర్చుకున్నానని లోకేష్ వెల్లడించారు.'ఆస్ట్రేలియాలో నాలుగు నగరాల్లో జరిగిన నా 7 రోజులు పర్యటన ఇంతటితో ముగిసింది. యూనివర్సిటీలు, ప్రముఖ పరిశ్రమలు, భారత్ – ఆస్ట్రేలియా మండళ్లు, సముద్ర ఆహార సంస్థలు, క్రీడా కేంద్రాలు ం ప్రతి చోటా చాలా విషయాలు నేర్చుకున్నాను. $ 2.4 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థ వైపు సాగుతున్న ఈ సమయంలో, మన శ్రామిక శక్తి మరింత బలోపేతం చేయడానికి ఉన్న అవకాశాలు పరిశీలించాను.

## ఈ ఫేక్ పోస్టుల మూలాలను శోధించాలి

కూటమి పక్షాల మధ్య, కులాల మధ్య చిచ్చుపెట్టేందుకు సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారని డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు వారిపై డీజీపీకి ఫిర్యాదు చేశారు. అంభోజి వినయ్ కుమార్ పేరుతో ఫేస్‌బుక్‌లో కరుడుగట్టిన వైసీపీ సపోర్టర్ ఫేక్ పోస్టులను పెడుతున్నారని ఆయన మండిపడ్డారు. దీని వల్ల అధికార కూటమిలో వైషమ్యాలు తీసుకురావడంతో పాటు కులాల మధ్య చిచ్చుపెట్టాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు..తాను డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను ఉద్దేశించి ఎన్నడూ చేయని కామెంట్లను చేసినట్టు.. సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారని డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు ఆరోపించారు. ఈ పోస్టులకు సంభందించి స్క్రీన్ షాట్‌లు, లింకులను కూడా తన ఫిర్యాదులో జత చేసినట్లు తెలిపారు. ఇలాంటి పోస్టులు పెట్టిన వారిపై భారతీయ న్యాయ సంహితలో ఉన్న సెక్షన్‌లను సైతం ఫిర్యాదులో పేర్కొన్నట్లు చెప్పారు. ఈ అంశంపై తక్షణం విచారణకు ఆదేశించి ఈ ఫేక్ పోస్టుల మూలాలను శోధించాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు కోరారు.

# మున్సిపాలిటీలకు రూ.2,780 కోట్లు

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 138 మున్సిపాలిటీలు, కొత్తగా ఏర్పాటైన కార్పొరేషన్లలో ఖర్చు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. కొత్త మున్సిపాలిటీలు, కొత్త గ్రామాలు విలీనమైన మున్సిపాలిటీల్లో పనులకు ప్రాధాన్యమివ్వాలని సూచించారు.మున్సిపాలిటీలకు ఒక్కోదానికి రూ.15 కోట్లు, కొత్త కార్పొరేషన్లకు రూ.30 కోట్లు, గ్రామాలను విలీనం చేసిన మున్సిపాలిటీలకు రూ.20 కోట్ల చొప్పున వెంటనే పంపిణీ చేయాలని తెలిపారు. ఈ రూ.2,780 కోట్లతో చేపట్టే మొత్తం 2,432 పనులకు సీఎం ఆమోద ముద్ర వేశారు. ఈ పనులకు వెంటనే టెండర్లు పిలిచి పనులు మొదలుపెట్టాలని, వచ్చే ఏడాది మార్చి నాటికి కచ్చితంగా అన్ని పనులు పూర్తి చేయాలని ఆదేశించారు పురపాలక శాఖ కూడా ముఖ్యమంత్రి వద్దే ఉన్న విషయం తెలిసిందే. పంచాయతీరాజ్ స్థానిక సంస్థలకు ఎన్నికలు ముగిసిన వెంటనే పురపాలక ఎన్నికలు కూడా నిర్వహిం చనున్న నేపథ్యంలో భారీ స్థాయిలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారు. హెచ్‌ఎండీఏ పరిధిని తెలంగాణ కోర్ అర్బన్ ఏరియాగా పరిగణిస్తున్న నేపథ్యంలో.. జీహెచ్‌ఎంసీ, చుట్టుపక్కల వాటికి మినహా అన్నింటికి ఈ నిధులు వెంటనే విడుదల చేయాలని సీఎం ఆదేశించారు. ఇప్పటికే ఉన్న మున్సిపాలిటీల విస్తరణతోపాటు కొత్తగా ఏర్పడిన మున్సిపాలిటీలన్నింటిలో అభివృద్ధి పనులు చేపట్టాలని సీఎం సూచించారు. రాష్ట్ర బడ్జెట్‌లో పొందుపరిచిన నగరాభివృద్ధి నిధులతోపాటు పట్టణ మౌలిక సదుపాయాల అభివృద్ధి నిధి (%ఖ×ఖఫీ%) నుంచి ఈ నిధులను మంజూరు చేశారు. ప్రాధాన్యత క్రమంలో ఈ నిధులను ఖర్చు చేసేలా మార్గదర్శకాలు విడుదల చేయాలని మున్సిపల్ శాఖ ఉన్నతాధికారులకు సూచించారు. మున్సిపాలిటీల్లో విలీనమైన ప్రాంతాల్లో అంతర్గత రహదారుల నిర్మాణం, వర్షపు నీరు, మురుగు నీటికి డ్రైన్ల నిర్మాణం, జంక్షన్ల అభివృద్ధి, చెరువులు, కుంటల్లో కాలుష్య నివారణ, డబుల్ బెడ్రూం ఇళ్లు నిర్మించిన ప్రాంతాల్లో ప్రాథమిక సదుపాయాల ఏర్పాటు, పార్కుల అభివృద్ధి, కల్వర్టులు, షాపింగ్ కాంప్లెక్సుల నిర్మాణ పనులకు ఈ నిధులు ఖర్చు చేయాల్సి ఉంటుంది. తెలంగాణలోని మున్సిపాలిటీలకు రాష్ట్ర ప్రభుత్వం భారీగా నిధులు విడుదల చేసింది. రూ.2,780 కోట్లను రేవంత్ సర్కార్ విడుదల చేసింది. 138 మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో 2432 పనులకు ఆమోదం తెలిపింది. వెంటనే టెండర్లు పిలిచి పనులు చేపట్టాలని సంబంధిత అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. కొత్త మున్సిపాలిటీలు, కొత్త గ్రామాలు విలీనమైన మున్సిపాలిటీల్లో పనులకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. రాష్ట్రంలోని 138 మున్సిపాలిటీలకు రూ. 2,780 కోట్లు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.తెలంగాణ కోర్ అర్బన్ సిటీని మినహాయించి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని మున్సిపాలిటీల్లో అభివృద్ధి పనులకు వెంటనే నిధులు విడుదల అయ్యాయి. తెలంగాణ రైజింగ్ విజన్ 2027లో భాగంగా గ్రేటర్ హైదరాబాద్ తో పాటు రాష్ట్రమంతటా ఉన్న పట్టణాలను గ్రోత్ హబ్‌లుగా తీర్చిదిద్దాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయించిన విషయం తెలిసిందే.తెలంగాణలోని పురపాలక సంఘాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం భారీగా నిధులు మంజూరు చేసింది. రాష్ట్రవ్యాప్తంగా 138 మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల పరిధిలో అభివృద్ధి పనుల కోసం రూ. 2,780 కోట్లను విడుదల చేస్తూ రేవంత్ రెడ్డి సర్కార్ కీలక ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిధులతో మొత్తం 2,432 పనులకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది.గ్రేటర్ హైదరాబాద్ మినహా రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలలో అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ క్రమంలో, మంజూరైన పనులకు సంబంధించి తక్షణమే టెండర్ల ప్రక్రియను ప్రారంభించి ˘నులు చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా, కొత్తగా ఏర్పాటైన మున్సిపాలిటీలు, సమీప గ్రామాలను విలీనం చేసుకున్న పురపాలక సంఘాల్లో అభివృద్ధి పనులకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని ఆయన స్పష్టమైన సూచనలు చేశారు.'తెలంగాణ రైజింగ్ విజన్ 2027'లో భాగంగా గ్రేటర్ హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలోని ఇతర పట్టణాలను కూడా 'గ్రోత్ హబ్'లుగా తీర్చిదిద్దాలన్న ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా ఈ నిధుల కేటాయింపు జరిగిందని ఉన్నతాధికారులు తెలిపారు. ఈ నిర్ణయంతో రాష్ట్రంలోని పట్టణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పన, అభివృద్ధి పనులు మరింత ఊపందుకోనున్నాయి.

# అంగుళం కబ్జా చేసినా వెంటనే చర్యలు తీసుకోండి..

అటవీ భూములను రక్షించే విషయంలో పకడ్బందీ వ్యూహంతో ముందుకు వెళ్లాలని సూచించారు. కృష్ణా జిల్లా కొండపావులూరులోని ఎన్డీఎంఏ ఆవరణలో జరిగిన రాష్ట్ర స్థాయి అటవీ అధికారుల సమావేశంలో డిప్యూటీ సీఎం మాట్లాడుతూ అటవీ శాఖ సిబ్బంది కొరతను అధిగమించడానికి ఉన్న మార్గాలను కేబినెట్ ముందుంచామన్నారు. నియామకంలో ఎలాంటి సిఫార్సులకు తావివ్వొద్దన్నారు. విధి నిర్వహణలో ఉన్న అధికారులను ఇబ్బందిపెట్టినా, దాడులకు పాల్పడినా అది ఏ స్థాయి వ్యక్తులైనా వారిని ఉపేక్షించం అన్నారు.రాష్ట్రవ్యాప్తంగా 22 శాతం భూ భాగంలో నోటిఫై చేసిన అడవులు ఉన్నాయని పేర్కొన్నారు. డి-నోటిఫై చేసిన దానితో కలిపితే మొత్తం 31 శాతంగా ఉండవచ్చు అని అంచనా వేశారు. అయితే ఉన్న అడవుల్లో ఎంత పచ్చదనం ఉంది? ఆక్రమణల నేపథ్యంలో ఎంత శాతం అడవులు మిగిలాయి అన్నది ప్రశ్నార్థకంగా మారిందన్నారు. దీనిపై సమగ్ర సర్వే చేసి ఇతర శాఖలను సమన్వయం చేసుకుని అటవీ భూములను స్వాధీనం చేసుకునేలా ప్రణాళికలు రూపొందించాలని అటవీ శాఖ అధికారులను ఆదేశించారు. ఆక్రమణలు ఎక్కడ ఉన్నా, చేసింది ఎవరైనా ఉపేక్షించవద్దన్నారు. అడవుల సంరక్షణ, ప్రకృతి పరిరక్షణ, గిరిజనుల కోసం ఏదైనా చేయాలన్న తపన, నిబద్ధతతో పని చేయాలని ముందుకు వచ్చే అధికారులకు కూటమి ప్రభుత్వం తరఫున మావంతు సహకారం అందిస్తుందని హామీనిచ్చారు. అడవులను కాపాడుకుంటూ, జీవ వైవిధ్యాన్ని పెంపొందించుకుంటూ పచ్చని హరితాంధ్రప్రదేశ్ నిర్మిద్దామని పిలుపునిచ్చారు. అడవులు జాతీయ ఆస్తి, వాటిని కాపాడుకోవడం మనందరి బాధ్యత అని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. అడవుల రక్షణకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందని తెలిపారు. అడవులను రక్షించుకునే విషయంలో రాజకీయాలకు తావుండదని.. రాజీకి తావుండదని స్పష్టం చేశారు. కృష్ణా జిల్లా కొండపావులూరులోని %చీణహీూ% ఆవరణలో జరిగిన రాష్ట్ర స్థాయి అటవీ అధికారుల రెండు రోజుల వర్క్ షాప్‌లో అటవీ, పర్యావరణ శాఖ మంత్రి హెూదాలో పవన్ కల్యాణ్ ముఖ్య అతిథిగా పాల్గొని అడవుల సంరక్షణ, భవిష్యత్తు లక్ష్యాలపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అడవులు జాతి సంపద అని, ప్రతి అంగుళం అమూల్యమైనదని తెలిపారు.అడవుల రక్షణ విషయంలో సీఎం చంద్రబాబు నాయుడు మార్గదర్శకం చేస్తున్నారని పవన్ కల్యాణ్ అన్నారు. అటవీ శాఖ క్షేత్ర స్థాయి సిబ్బంది, అధికారులు కూడా అటవీ భూములను రక్షించే విషయంలో పకడ్బందీ వ్యూహంతో ముందుకు వెళ్లాలని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. గత ప్రభుత్వ హయాంలో అటవీ శాఖ మంత్రిగా ఉన్న వ్యక్తే తన సొంత ఇలాకాలోని అటవీ భూములను ఇష్టానుసారం ఆక్రమించుకుంటే, నాడు అధికారులు ఎందుకు స్పందించలేదో నాకు ఇప్పటికీ అర్థం కావడం లేదన్నారు. అలాంటి తప్పిదాలు కూటమి ప్రభుత్వంలో జరగడానికి వీల్లేదని, పార్టీలు, వ్యక్తులకు అతీతంగా అటవీ భూమి అంగుళం కబ్జా అయినా వేగంగా స్పందించాల్సిన బాధ్యతను అటవీ అధికారులు తీసుకోవాలని చెప్పారు.అటవీ శాఖలో విభిన్నమైన బాధ్యతలు పంచుకోవడానికి సరిపడినంత సిబ్బంది లేరని ప్రతి సమీక్షలోనూ అధికారులు నా దృష్టికి తీసుకువస్తున్నారని పవన్ కల్యాణ్ తెలిపారు. ఈ సమస్య అధిగమించడానికి ఉన్న మార్గాలను కేబినెట్ ముందు ఉంచామన్నారు. సిబ్బంది నియామకం వ్యవహారంలో పూర్తి స్థాయి పారదర్శకత పాటించాలని సూచించారు. ఎలాంటి సిఫార్సులకు తావివ్వవదన్నారు. అడవుల్ని సంరక్షించాలంటే అటవీ శాఖ అధికారుల భద్రత ప్రధానమైనదని తెలిపారు. అటవీ సిబ్బంది భద్రత పట్ల కూటమి ప్రభుత్వం పూర్తి స్థాయి స్పష్టతతో ఉందన్నారు. విధి నిర్వహణలో ఉన్న అధికారులను ఇబ్బందిపెట్టినా, దాడులకు పాల్పడినా అది ఏ స్థాయి వ్యక్తులైనా వారిని ఉపేక్షించమని.. చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విధి నిర్వహణలో ఇబ్బందులు ఉంటే వ్యక్తిగతంగా తనను కలిసి సమస్యను చెప్పాలని కోరారు. శ్రీశైలం ఘటన తన దృష్టికి వచ్చిన వెంటనే నిజానిజాలు తెలుసుకున్నానని అన్నారు. సిబ్బందికి తగిన న్యాయం జరిగేలా చూశామని తెలిపారు. విధి నిర్వహణ విషయంలో ఎలాంటి భయాలకు తావివ్వవద్దని సూచించారు.రాష్ట్రవ్యాప్తంగా 22 శాతం భూ భాగంలో నోటిఫై చేసిన అడవులు ఉన్నాయని పవన్ కల్యాణ్ అన్నారు. డి-నోటిఫై చేసిన దానితో కలిపితే మొత్తం 31 శాతంగా ఉండవచ్చు అని అంచనా.. అయితే ఉన్న అడవుల్లో ఎంత పచ్చదనం ఉంది? ఆక్రమణల నేపథ్యంలో ఎంత శాతం అడవులు మిగిలాయి అన్నది ప్రశ్నార్థకంగా ఉందన్నారు. దీనిపై సమగ్ర సర్వే చేసి ఇతర శాఖలను సమన్వయం చేసుకుని అటవీ భూములను స్వాధీనం చేసుకునేలా ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. ఆక్రమణలు ఎక్కడ ఉన్నా, చేసింది ఎవరైనా ఉపేక్షించవద్దని స్పష్టం చేశారు. 2047 నాటికి రాష్ట్ర భూ భాగంలో 50 శాతం పచ్చదనంతో నిండేలా పని చేయాలన్నారు. దీనికి ప్రజల భాగస్వామ్యం అవసరమని.. భావితరాలకు పచ్చదనాన్ని పెంపొందించేలా చైతన్యవంతులను చేస్తేనే లక్ష్యాన్ని చేరుకోగలమని అన్నారు.మానవులు జంతువుల సంఘర్షణను అరికట్టేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్లాలని పవన్ కల్యాణ్ సూచించారు. రాష్ట్ర సరిహద్దు జిల్లాలు అయిన చిత్తూరు, పార్వతీపురం మన్యం, శ్రీకాకుళం జిల్లాల్లో మదపుటేనుగుల సంచారం ఎక్కువగా ఉందని తెలిపారు.

# ఆఖరికి దీనిపైనా వైసీపీ ఫేక్ ప్రచారం చేస్తోంది

బాధిత కుటుంబాలు తీవ్ర దుఃఖంలో ఉంటే, వైసీపీ మాత్రం శవ రాజకీయాలకు పాల్పడుతోందని ఆయన ఆరోపించారు. శుక్రవారం అనంతపురంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.ప్రమాదానికి గురైన బస్సు ఫిట్‌నెస్, పర్మిట్లపై వైసీపీ నాయకులు నకిలీ పత్రాలను సృష్టించి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని కేశవ్ విమర్శించారు. మార్చి నెలలో ఇచ్చిన ఒక సర్టిఫికెట్‌ను చూపిస్తూ, బస్సుకు అర్హత లేదని దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. వాస్తవానికి ఆ బస్సుకు 2027 వరకు పర్మిట్ చెల్లుబాటులో ఉందని స్పష్టం చేశారు. ఇందుకు సంబంధించిన అసలు పత్రాలను ఆయన మీడియా ముందు ప్రదర్శించారు."బాధిత కుటుంబాలు కన్నీరుమున్నీరుగా విలపిస్తుంటే, వారికి అండగా నిలవాల్సింది పోయి.. ఇలాంటి సమయంలో రాజకీయ లబ్ధి కోసం పాకులాడటం సిగ్గుచేటు" అని పయ్యావుల కేశవ్ ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ చేస్తున్న ఈ తప్పుడు ప్రచారాన్ని ప్రజలు నమ్మవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు.బస్సు ప్రమాద మృతుల కుటుంబాలకు ఆయన తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ప్రభుత్వం వారికి అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. భవిష్యత్తులో ఇలాంటి దురదృష్టకర సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని మంత్రి వివరించారు.కీలక పాత్ర పోషించాలని ఆయన పిలుపునిచ్చారు. యువత విజయమే, దేశం విజయమని ప్రధాని పేర్కొన్నారు. శుక్రవారం జరిగిన 17వ రోజ్‌గార్ మేళాను ఉద్దేశించి ప్రధాని మోదీ వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా ప్రసంగించారు. ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా 51 వేల మందికి పైగా యువతకు ప్రభుత్వ ఉద్యోగ నియామక పత్రాలను అందజేశారు. పండుగ వేళ శాశ్వత ప్రభుత్వ ఉద్యోగాలకు నియామక పత్రాలు అందుకోవడం ఆనందాన్ని రెట్టింపు చేస్తుందని ప్రధాని తెలిపారు. 'పండుగ ఉత్సాహం, ఉద్యోగం పొందిన విజయం.. ఈ రెండూ కలిసి 51 వేల మందికి పైగా యువత జీవితాల్లో కొత్త వెలుగులు నింపాయి. ఈ కొత్త ఆరంభం సందర్భంగా వారందరికీ, వారి కుటుంబ సభ్యులకు నా అభినందనలు'అని మోదీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ.. 'ఈ రోజు మీరు పొందినవి కేవలం ప్రభుత్వ ఉద్యోగాలు మాత్రమే కావు, ఇవి దేశ నిర్మాణంలో చురుకుగా పాల్గొనేందుకు లభించిన అవకాశాలు. కొత్తగా నియమితులైన మీరంతా నిజాయితీ, చిత్తశుద్ధితో పనిచేస్తారని, భవిష్యత్ భారతం కోసం మెరుగైన వ్యవస్థలను రూపొందించడంలో కీలక పాత్ర పోషిస్తారని నేను విశ్వసిస్తున్నాను'అని అన్నారు. 'నాగరిక్ దేవో భవ'(పౌరుడే దైవం) అనే మంత్రాన్ని ఎప్పటికీ మరవవద్దని, సేవాభావం, అంకితభావంతో పనిచేయాలని ఆయన యువ కర్మయోగులకు సూచించారు. 'వికసిత భారత్ నిర్మాణం అనే సంకల్పంతో గత 11 ఏళ్లుగా దేశం ముందుకు సాగుతోంది. ఈ ప్రయాణంలో యువతదే ప్రధాన పాత్ర'అని ప్రధాని నొక్కి చెప్పారు. యువ సాధికారతకు తమ ప్రభు త్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. 'యువత ఆకాంక్షలను నెరవేర్చడంలో రోజ్‌గార్ మేళాలు శక్తివంతమైన మాధ్యమంగా మారాయి. ఇటీవలి కాలంలో ఈ మేళాల ద్వారానే 11 లక్షలకు పైగా నియామక పత్రాలను జారీ చేశాం'అని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగాలకే పరిమితం కాకుండా, 'పీఎం వికసిత భారత్ రోజ్‌గార్ యోజన'ద్వారా 3.5 కోట్ల మంది యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు మోదీ వెల్లడించారు. స్కిల్ ఇండియా మిషన్, నేషనల్ కెరీర్ సర్వీస్ వంటి వేదికలు యువతకు కొత్త అవకాశాలను కల్పిస్తున్నాయని అన్నారు. యువత కోసం చేపట్టిన మరో కీలకమైన 'ప్రతిభా సేతు పోర్టల్'గురించి ప్రధాని మోదీ ప్రకటించారు. 'యూపీఎస్సీ తుది జాబితా వరకు చేరుకుని, ఎంపిక కాని అభ్యర్థులకు ఈ పోర్టల్ అవకాశాలు కల్పిస్తుంది. వారి ప్రతిభ వృథా కాదు. ఈ పోర్టల్ ద్వారా ఇప్పుడు ప్రైవేట్, ప్రభుత్వ సంస్థలు ఈ ప్రతిభావంతుల సేవలను వినియోగించుకుంటున్నాయి. యువత ప్రతిభను ఇలా సద్వినియోగం చేయడం ద్వారా భారత యువశక్తి ప్రపంచానికి తెలుస్తుంది'అని మోదీ అన్నారు. జీఎస్టీ సంస్కరణలు పండుగ సీజన్‌కు కొత్త ఊపునిచ్చాయని ప్రధాని అన్నారు. 'జీఎస్టీ బచత్ ఉత్సవ్ కారణంగా నిత్యావసర వస్తువులు చౌకగా మారాయి. దీంతో డిమాండ్ పెరిగింది. పెరిగిన డిమాండ్ ఉత్పత్తిని, సప్లై చెయిన్‌లను వేగవంతం చేసింది. ఫ్యాక్టరీలలో ఉత్పత్తి పెరిగితే కొత్త ఉద్యోగాలు వస్తాయి. అందువల్ల, జీఎస్టీ బచత్ ఉత్సవ్.. 'ఉపాధి ఉత్సవ్'గా కూడా మారుతోంది'అని ప్రధాని విశ్లేషించారు. ధనత్రయోదశి, దీపావళి సందర్భంగా నమోదైన రికార్డు స్థాయి అమ్మకాలే ఇందుకు నిదర్శనమని అన్నారు. 'భారత్ ప్రస్తుతం ప్రపంచంలోనే అత్యంత యువ దేశం. ఈ యువశక్తే మన గొప్ప ఆస్తి'అని మోదీ అన్నారు. విదేశాంగ విధానాన్ని కూడా భారతీయ యువత ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకునే రూపొందిస్తున్నామన్నారు. యూకే, యూరప్, బ్రెజిల్, సింగపూర్, కెనడా, దక్షిణ కొరియా వంటి దేశాలతో ఏఐ, ఫిన్‌టెక్, క్లీన్ ఎనర్జీ రంగాల్లో కుదుర్చుకుంటున్న ఒప్పందాలు యువతకు శిక్షణ, నైపుణ్యం, ఉపాధి అవకాశాలను సృష్టిస్తున్నాయని తెలిపారు. 'కొత్తగా నియమితులైన ఈ యువ కర్మయోగులు 'వికసిత భారత్'సంకల్పాన్ని నెరవేర్చడంలో ముందుండాలి.

# 'అదానీ పేరు ఎందుకు చెప్పడం లేదు?'

వైఎస్ జగన్ పత్రికా సమావేశంతో ప్రజలకు వాస్తవాల తెలుస్తున్నాయన్నారు. గూగుల్‌ను స్వాగతిస్తున్నామని తాము చెప్పినప్పటికీ ఎల్లో మీడియా తప్పుడు ప్రచారం చేసిందన్నారు గుడివాడ అమర్నాథ్. ' గూగుల్ - రైడెన్ సంస్థతో ఒప్పందంలో ఉద్యోగాల కోసం ప్రశ్నించాం. గూగుల్- ఆధాని డేటా సెంటర్ ఏర్పాటులో జరిగిన చర్చల కోసం వైఎస్ జగన్ వివరించారు. డేటా సెంటర్ ఏర్పాటు విషయంలో అధాని పేరు ఎందుకు చెప్పడం లేదు. ఆధాని పేరు చెప్తే జగన్‌కు మంచి పేరు వస్తుందని వారి బాధ..లక్షా 80 వేల ఉద్యోగాలు ఎలా వస్తాయో క్లారిటీ ఇవ్వాలి. ఎన్ని ఉద్యోగాలు వస్తాయో చెప్పాలి. ఎకో సిస్టమ్ ద్వారా ఉద్యోగాల కల్పన అవుతుందని ఎందుకు చెప్పలేకపోతున్నారు. క్రెడిట్ కొట్టేయాలని తండ్రీ కొడుకులు చూస్తున్నారు. ఎల్లో మీడియా రోజూ రౌండ్ టేబుల్ మీటింగ్ పెట్టుకుంటున్నారు. సినిమా టైటిల్ వేరు ఎల్లో మీడియా స్టోరీ ఒక్కటే. చంద్రబాబు మొదలు పెట్టి.. పూర్తి చేసిన ప్రాజెక్ట్ ఒక్కటి చూపించాలి. ఛాలెంజ్ చేస్తున్నా. భూమి సమీకరణ చెయ్యకుండా చంద్రబాబు దిగిపోయే ముందు భోగాపురం ఎయిర్ పోర్ట్ కు శంకుస్థాపన చేశారు. 2వేల 700 ఎకరాలకు 350 ఎకరాలు మాత్రమే అందుబాటులో ఉంటే మేం మొత్తం భూమి సేకరణ పూర్తి చేసాం.. నాలుగు గ్రామాలను తరలించి, భోగాపురం ఎయిర్ పోర్ట్ స్థలానికి గోడ నిర్మించాం. ఏ చిక్కులూ లేకుండా.. %+ఎతీ% కు స్థలం అప్పగించాం. రామాయపట్నం పోర్టును మేమే కట్టాం. ఏ పనీ చెయ్యకపోయినా శిలా ఫలకాలు వేసుకోవడంలో బాబు సిద్ధహస్తుడు. 21 సంవత్సరాల ముందే బాబుకి హైదరాబాద్ తో సంబంధం లేదు. బాబు, లోకేష్ యాడ్ ఏజెన్సీని నడుపుతున్నారు. జగన్ చేసిన మంచిని ఎలాగో చెప్పరు కనీసం అధాని పేరు అయినా చెప్పండి' అని అమర్నాథ్ పేర్కొన్నారు. అమరవీరుల స్థూపం వద్ద అమరవీరులకు నివాళులు అర్పించి కవిత జనం బాట కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గత బీఆర్ఎస్ ప్రభుత్వ పదేళ్ల పాలనలో తాను ఎంపీగా, ఎమ్మెల్సీగా ప్రజా సేవ చేశానని గుర్తు చేశారు.మంత్రి పదవి లేనందున తనకు అధికారికంగా సంతకం చేసే అవకాశం లేక అమరవీరుల కుటుంబాలకు పరిహారం విషయంలో న్యాయం చేయలేకపోయానని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. అమరవీరుల కుటుంబాల్లో కొందరికి మాత్రమే ప్రభుత్వం నుంచి డబ్బు అందిందని, మిగతా కుటుంబాలు నిర్లక్ష్యానికి గురయ్యాయని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పలు అంతర్గత వేదికలపై ఈ విషయాన్ని తాను చాలాసార్లు లేవనెత్తానని, మిగతా అమరవీరుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందేలా చూడాలని కోరానని తెలిపారు.ఈ విషయంలో తాను తగినంత పోరాటం చేయలేదని, అమరవీరుల కుటుంబాలకు డబ్బులు అందేవరకూ పోరాడాల్సిందని చెప్పారు. అందుకే ఇప్పుడు అమరవీరుల కుటుంబాలకు క్షమాపణ చెబుతున్నానని కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు. ప్రతీ అమరవీరుల కుటుంబానికీ రూ.కోటి చొప్పున అందజేయాలని రేవంత్ రెడ్డి సర్కారును డిమాండ్ చేశారు.

# ఉగ్ర బాధితులను, కారకులను ఒకే గాటన కట్టరాదు

ఐరాస చర్యలు ఒక్కోసారి ఏకపక్షంగా మారుతున్నాయన్నారు. స్వయం ప్రకటిత ఉగ్రవాదులను ఆంక్షల ప్రక్రియ నుంచి కాపాడేందుకు ప్రయత్నిస్తుంటే నిజాయతీకి స్థానమెక్కడున్నట్లు?అంటూ జై శంకర్ ప్రశ్నించారు. తక్షణమే తగు రీతిలో సంస్కరణలను చేపట్టకుంటే ఐరాసతో ఎలాంటి ఫలితమూ ఉండదని స్పష్టం చేశారు. ఐరాస 80వ వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారం ఏర్పాటైన కార్యక్రమంలో మంత్రి ప్రసంగించారు. ఎలాంటి అర్థవంతమైన సంస్కరణను చేపట్టాలన్నా సంస్కరణ ప్రక్రియతోనే దాన్ని అడ్డుకునేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని అసహనం వ్యక్తం చేశారు. సంస్కరణలను అమలు చేయడమే ప్రపంచ దేశాలకు పెను సవాలుగా మారిందన్నారు. ఉగ్రవాదంపై స్పందించే విషయంలో ఐరాస ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటోందని జై శంకర్ అన్నారు. అమానవీయమైన పహల్గాం ఉగ్రదాడిని ఖండించే విషయంలో ఐరాస భద్రతా మండలిలో తీర్మానానికి సాక్షాత్తూ కౌన్సిల్ సభ్యుడే అభ్యంతరం తెలిపారంటూ పరోక్షంగా ఆయన పాక్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. లష్కరే తోయిబా ముసుగు సంస్థే ది రెసిస్టెన్స్ ఫ్రంట్(టీఆర్ఎఫ్). పహల్గాంలో దాడికి పాల్పడింది తామేనంటూ టీఆర్ఎఫ్ స్వయంగా ప్రకటించుకుంది. అయితే, మండలిలో సభ్యురాలిగా కొనసాగుతున్న పాకిస్తాన్ పహల్గాం ఉగ్రదాడిని ఖండిస్తూ వెలువరించిన తీర్మానంలో టీఆర్ఎఫ్ ప్రస్తావన లేకుండా చేయడం గమనార్హం. గతంలో పలుమార్లు పాకిస్తాన్‌లోని ఉగ్రవాద గ్రూపులకు వ్యతిరేకంగా చేపట్టిన చర్యలను శాశ్వతసభ్య దేశమైన చైనా అడ్డుకుంది. అందుకే, ఉగ్రవాదులను ఆంక్షల చట్రం నుంచి కాపాడేందుకు ప్రయత్నిస్తున్నారంటూ జై శంకర్ వ్యాఖ్యలు చేశారు. అంతర్జాతీయ శాంతి, సుస్థిరతలు కేవలం మాటలకే పరిమితమైన పక్షంలో అభివృద్ధి, సామాజిక%-%ఆర్థిక పురోగతి మరింత అథోగతికి చేరుకుంటాయన్నారు. ఏదేమైనా ఈ సంక్షోభ సమయంలో ఐక్యరాజ్యసమితికి భారత్ మద్దతుగా నిలుస్తుందని ఆయన తెలిపారు. అభివృద్ధి, పురోగతితోపాటు శాంతి, భద్రతలకు భారత్ ప్రాధాన్యమిస్తుందన్నారు. ఐరాస 80వ అవతరణ దినోత్సవం సందర్భంగా జై శంకర్ ప్రత్యేక తపాలా బిళ్లను విడుదల చేశారు.

# యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**- ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి**

**శ్రీకాళహస్తి, అక్టోబర్ 25, గాయత్రి వార్తలు: రిపోర్టర్ : రంజిత్**

జాబ్ మేళాలు నిరుద్యోగులకు ఉపయోగకరమని శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి అన్నారు,పట్టణంలోని విక్రమ్ డిగ్రీ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో శనివారం జాబ్ మేళాను నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొన్నారు. నిరుద్యోగులను ఉత్సాహ పరిచే విధంగా ప్రసంగించారు .అనంతరం జాబ్ మేళాలో ఉద్యోగాలను పొందిన నిరుద్యోగ యువతీ యువకులకు నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బొజ్జలసుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లోని నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించే దిశగా ఏడుపదుల వయసులో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు దుబాయ్ లో పర్యటన చేస్తూ పరిశ్రమలను ఆంధ్రప్రదేశ్ కు తీసుకుని వచ్చేందుకు కృషి చేస్తున్నారని అన్నారు,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆస్ట్రేలియాలో పర్యటిస్తూ పరిశ్రమలను తీసుకుని వచ్చి ఆంధ్రప్రదేశ్ లోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా కృషి చేస్తున్నారని ఆంధ్రప్రదేశ్ ను అభివృద్ధి చేసే విధంగా కృషి చేస్తున్న ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు మంత్రి నారా లోకేష్ కు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఇప్పటికే ఐదు మెగా జాబ్ మేళాలు నిర్వహించి దాదాపు




2000 మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించామని. ఈ జాబ్‌మేళా కార్యక్రమంలో 20 కంపెనీల ప్రతినిధులు పాల్గొని వారి యొక్క కంపెనీలలో యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఇంటర్వ్యూలు నిర్వహించి దాదాపు 500 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించామని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించే దిశగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు, నిరుద్యోగ యువతీ యువకులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# మాలేపాటి కుటుంబానికి వేమిరెడ్డి, కోటంరెడ్డిల పరామర్శ

**కావలి: గాయత్రి వార్తలు కిషోర్ రిపోర్టర్ దాసరి**



నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి , కోవూరు శాసన సభ్యులు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి , నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి , డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ ఈరోజు దగదర్తిలోని మాలేపాటి స్వగృహానికి విచ్చేసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ మాలేపాటి సుబ్బానాయుడు, దగదర్తి మండల తెలుగుదేశం పార్టీ యువ నాయకులు మాలేపాటి భానుచందర్ చిత్రపటాలకు నివాళులు అర్పించారు. మాలేపాటి భానుచందర్ కుమారుడిని ఒడిలోకి తీసుకొని వేమిరెడ్డి ప్రశాంతమ్మ వారిని ఓదార్చారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ వారు ఇరువురు లేని లోటు తీర్చలేనిదని, తెలుగుదేశం పార్టీ తమకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని పేర్కొన్నారు.

# ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కల్లిపూడిలో సంతకాల సేకరణ

**- వైయస్సార్సీపి ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉన్నం వాసు నాయుడు**

**- ప్రజా వైద్య హక్కుల కోసం బలమైన ఉద్యమం కొనసాగిస్తాం**



**తొట్టంబేడు, గాయత్రి వార్తలు: రిపోర్టర్ : మునిరత్నం**

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరించాలనే యత్నాలను వ్యతిరేకిస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు, శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి ఆదేశాల ప్రకారం, తొట్టంబేడు మండలం తాటిపర్తి పంచాయితీ పరిధిలోని కల్లిపూడి గ్రామంలో శనివారం కోటి సంతకాల సేకరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి వైఎస్సార్ సీపీ ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉన్నం వాసు నాయుడు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన, "ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటు చేతుల్లోకి అప్పగించడం అంటే పేద ప్రజల వైద్య హక్కులపై దాడి చేసినట్లేనని, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఈ నిర్ణయాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించదన్నారు. ప్రజా వైద్య సేవలను కాపాడటానికి ప్రతి గ్రామంలో ఈ ఉద్యమాన్ని విస్తరిస్తాం" అని స్పష్టం చేశారు. ఉన్నం వాసు నాయుడు పిలుపు మేరకు స్థానిక ప్రజలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని సంతకాలు చేశారు. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా అందరూ ముక్తకంఠంతో తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. అదే విధంగా ఈ కార్యక్రమంలో తొట్టంబేడు మండల అధ్యక్షుడు కోగిల సుబ్రహ్మణ్యం కూడ పాల్గొని, ఈ కార్యక్రమం ఉద్దేశించి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం తీసుకున్న ఈ ప్రైవేటికరణకు వైస్సార్సీపీ పార్టీ ఎట్టి పరస్థితులో ఒప్పుకునే ప్రసక్తే లేదన్నారు. ఈ మెడికల్ కాలేజీలు పేద విద్యార్థులకు. భరోసా అని ఆయన వాపోయారు. ఈ కార్యక్రమం నందు పెరుమాళ్ రెడ్డి, మునిరాజు రెడ్డి, ఎస్. రాఘవరెడ్డి, ఎన్. మురళీమోహన్ రెడ్డి, బత్తిరెడ్డి, ఓంకార్, చంద్రరెడ్డి, శాంతి, సుబ్రహ్మణ్యం, వెంకటయ్య, పాపిరెడ్డి, కట్టారెడ్డి, చిట్టిబాబు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సమాజంలో పోలీసుల పాత్ర పై వ్యాసరచన పోటీలు

**శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు :రిపోర్టర్ : మునిరత్నం**



పోలీసుల అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా శనివారం పట్టణంలోని ఆంధ్రప్రదేశ్ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజ్ లో శ్రీకాళహస్తి రెండవ పట్టణ సీఐ నాగార్జున రెడ్డి ఆధ్వర్యంలో సమాజంలో పోలీసుల పాత్ర పై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. అనంతరం సి.ఐ నాగార్జున రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు మాదక ద్రవ్యాలకు అలవాటు పడవద్దు అని, చట్టాలపై అవగాహన పెంచుకోవాలని తెలియజేశారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తీశ్వర దర్శనార్థం విచ్చేసిన తిరుమల జేఈవో వెంకయ్య చౌదరిని కలిసిన ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి

**శ్రీకాళహస్తి, అక్టోబర్ 25, గాయత్రి వార్తలు:**



ప్రఖ్యాత పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తీశ్వర స్వామి దర్శనార్థం తిరుమల జేఈవో వెంకయ్య చౌదరి శనివారం శ్రీకాళహస్తికి విచ్చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి, శ్రీకాళహస్తిలోని దేవాలయాల అభివృద్ధికి తగిన సహకారం అందించాలని విన్నవించారు. దేవాలయాల అభివృద్ధిపై జేఈవో వెంకయ్య చౌదరి సానుకూలంగా స్పందిస్తూ, అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి జేఈవో శ్రీకాళహస్తీశ్వర స్వామివారి ప్రతిమ, తీర్థప్రసాదాలు అందజేశారు

# సైక్లోన్ మంథాన్‌పై ముందస్తు హెచ్చరికలు

**- ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సీఐ నాగార్జున రెడ్డి సూచన**

**శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు: రిపోర్టర్ : మునిరత్నం**



రాష్ట్రంలో మంథాన్ సైక్లోన్ 26వ తేదీ నుండి 29వ తేదీ వరకు విరుచుకుపడే అవకాశం ఉన్న నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని శ్రీకాళహస్తి టూ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగార్జున రెడ్డి విలేకరుల ద్వారా సూచించారు నాగార్జున రెడ్డి మాట్లాడుతూ, వాగులు%-%వంకలు పొంగిపొర్లే సమయంలో ప్రజలు, ముఖ్యంగా రైతులు, రహదారులు దాటడానికి ప్రయత్నించవద్దని హెచ్చరించారు. "ప్రాణాలకు ముప్పు వాటిల్లే పరిస్థితుల్లో దారాలు దాటే ప్రయత్నం చేయడం ప్రమాదకరం" అని పేర్కొన్నారు. అలాగే యువత నీటి ప్రవాహాల దగ్గర సెల్ఫీలు తీసుకోవడం, స్వర్ణముఖి నది, చెరువుల దగ్గర ఈత కొట్టడం, చేపలు పట్టడం వంటి పనులు చేయరాదని హెచ్చరించారు. పిల్లలను తల్లిదండ్రులు పర్యవేక్షణలో ఉంచుకోవాలని, ఎట్టి పరిస్థితుల్లో సరదాగా ఈతకు పంపడం చేయరాదన్నారు. ఇప్పుడు తెలియపరిచిన జాగ్రత్తలు తీసుకుంటే ముందస్తుగా ప్రమాదాలు జరగకుండా నివారించుకోవచ్చున్నారు. ఎవరైనా సమస్యల్లో చిక్కుకుంటే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సీఐ నాగార్జున రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# నకిలీ మద్యం నిర్మూలనలో ప్రజల భాగ్యస్వామ్యం కీలకం

**శ్రీకాళహస్తి, అక్టోబర్ 25, గాయత్రి వార్తలు : రిపోర్టర్ : రంజిత్**



మద్యం నకిలీ అరికట్టడం పై ప్రభుత్వం విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తుంది. ఈ మేరకు శ్రీకాళహస్తిలో ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి హాజరై అవగాహన కరపత్రాలు ఆవిష్కరించారు.అనంతరం మద్యం బాటిల్స్ పై క్యూ ఆర్ కోడ్ స్కాన్ చేసి మద్యం ఎక్కడ తయారయింది తదితర అంశాలు తెలుసుకొని,నాణ్యమైన మద్యం కొనుగోలు చేయడానికి ప్రతి ఒక్కరూ క్యూఆర్ కోడ్ వినియోగించి నకిలీ మద్యం అరికట్టేందుకు సహకరించాలని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి కోరారు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గత ప్రభుత్వంలో కల్తీ మద్యాన్ని ఇష్టానుసారంగా అమ్మి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడారని, అలాంటి వ్యక్తి దయ్యాలు వేదం వలించినట్లు మద్యం గురించి మాట్లాడడం ఆశ్చర్యాన్ని కలిగించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు విజయకుమార్ నాయుడు, తొట్టంబేడు ఇంచార్జ్ ముని రాజా నాయుడు ,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తంగినేని చెంచయ్య నాయుడు, కన్నలి ప్రతాపరెడ్డి, కాసరం రమేష్, పేట బాలాజీ రెడ్డి, ముని రాజ యాదవ్, పోలూరు శ్రీనివాసులు రెడ్డి, మాజీ కౌన్సిలర్ బషీర్, ఎక్సైజ్ శాఖ అధికారులు టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ని కలిసిన టౌన్ యూత్ ప్రెసిడెంట్ మునిక్రిష్ణారెడ్డి

**శ్రీకాళహస్తి, అక్టోబర్ 25, గాయత్రి వార్తలు: రిపోర్టర్ : రంజిత్**

రష్ హాస్పిటల్ అధినేత ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం ని వైయస్ఆర్సీపీ టౌన్ యూత్ ప్రెసిడెంట్ మల్లెంబాకం మునిక్రిష్ణారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి దుశ్యాలవతో సత్కరించి ఆయన ఆశీస్సులు తీసుకున్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం మాట్లాడుతూ యువకులంతా ఉత్సాహంతో నియోజకవర్గంలో వైఎస్ఆర్సిపి పార్టీ నిర్వహించే మెడికల్ కళాశాలలను కూటమి ప్రభుత్వం పిపిపి విధానంతో ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా కోటి సంతకాల కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న మెడికల్ కళాశాల ప్రైవేటీకరం ద్వారా పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు అన్యాయం జరుగుతుందన్నారు ఈ పి పి పి విధానాన్ని రద్దు పరచాలని పేర్కొన్నారు ప్రజా ఉద్యమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలన్నారు అలాగే వైఎస్ఆర్సిపి పార్టీ నియోజవర్గంలోని అత్యధిక ఓటు బ్యాంకు కలిగిన వన్నె కుల క్షత్రియులను గుర్తించి నామినేట్ పదవులను ఇచ్చిందన్నారు ఈ కూటమి ప్రభుత్వం వన్నె కుల క్షత్రియులను వాడుకొని నామినేట్ పదవులు ఇవ్వకుండా మోసం చేసిందని తెలిపారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గపు వైఎస్ఆర్సిపి న్యాయ సలహాదారుడు



సున్నపు లక్ష్మీపతి రెడ్డి మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మధు రెడ్డి సుధాకర్ రెడ్డి సురేష్ రెడ్డి జగదీశ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# కోలా దంపతులకు సన్మానం చేసిన కోలా అభిమానులు



**శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు:**

శ్రీకాళహస్తి వాయు లింగేశ్వర స్వామి ధర్మకర్తల మండలి సభ్యురాలుగా ప్రమాణం చేసిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ గారి సతీమణి కోలా విశాలాక్షి దంపతులకు శ్రీకాళహస్తి పట్టణంలోని హెూటల్ నందు శ్రీకాళహస్తి బిజెపి యువ నాయకులు మరియు అభిమానులచే ఘన సన్మానం చేసి, జ్ఞాపికను అందజేసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, బిజెపి యువ నాయకులు, మహిళా మోర్చ సభ్యులు, కోలా ఆనంద్ గారి అభిమానులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన రాష్ట్ర మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి





**టంగుటూరు :గాయత్రి వార్తలు:** ప్రజలు ఆర్థికంగా నష్ట పోరాదని, ప్రజలు ఆరోగ్యంగా, సంతోషం గా ఉండాలన్న ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి గారి సహాయ నిధి నుండి పెద్ద మొత్తంలో నిధులు మంజూరు చేయడం జరుగుచున్నదని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. శనివారం టంగుటూరు మండలం,తూర్పునాయుడుపాలెంలోని తన క్యాంపు కార్యాలయంలో 71 మంది లబ్ధిదారులకు రూ.37.88 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ, రాష్ట్ర ప్రజలకు ఎటువంటి ఆర్థిక ఇబ్బందులు లేకుండా ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని, సంతోషంగా ఉండాలని, ఆరోగ్యాంధ్ర ప్రదేశ్ సాధనే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ఆర్థికంగా నష్ట పోరాదన్న ఉద్దేశ్యంతో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికినీ ముఖ్యమంత్రి గారి సహాయ నిధి నుండి పెద్ద మొత్తంలో నిధులు మంజూరు చేయడం జరుగుచున్నదన్నారు. కొండపి నియోజకవర్గ పరిధిలో 71 మందికి 37 లక్షల 88 వేల రూపాయలు చెక్కులను ఇవ్వడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు కొండపి నియోజకవర్గంలో 996 మంది లబ్దిదారులకు 7 కోట్ల 95 లక్షల 53 వేల రూపాయల మేర ఆర్థిక సహాయం అందించినట్టు తెలిపారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తున్నదన్నారు. కొండపి నియోజక వర్గానికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి పెద్ద మొత్తంలో నిధులు మంజూరు చేయడం పట్ల ఈ సందర్భంగా ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడుకి ప్రత్యేక ధన్యవాదాలు తెల్పుతున్నట్లు మంత్రి అన్నారు.

# టి.ఆర్. ఆర్. ప్రభుత్వ డిగ్రీ స్వయం ప్రతిపత్తి కళాశాలలో మూడవ విడత డిగ్రీ ప్రవేశాలు



**కందుకూరు :గాయత్రి వార్తలు:** టి. ఆర్. ఆర్. ప్రభుత్వ డిగ్రీ స్వయం ప్రతిపత్తి కళాశాలలో డిగ్రీ కోర్సుల్లో మిగిలి పోయిన సీట్లకు గాను మూడవ విడత డిగ్రీ ప్రవేశాలు ప్రారంభమైనవని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రవికుమార్ తెలియజేశారు. దీనికి సంబంధిన షెడ్యూల్ ను రాష్ట్ర ఉన్నత విద్యా మండలి విడుదల చేసింది కనుక ఈ నెల 25 ,26 తేదీల్లో కళాశాలలో రిజిస్ట్రేషన్, 30వ తేదీ వెబ్ ఐచ్చికాల మార్పు, నవంబర్ 1న సీట్ల కేటాయింపు ఉంటుంది. సీట్లు పొందిన అభ్యర్థులు నవంబరు 4 లోపు కళాశాలలో చేరవలసి ఉంటుందని, డిగ్రీలో చేరదలచిన అభ్యర్థులు తమ ఒరిజినల్ సరిఫికెట్లతో కళాశాలకు విచ్చేసి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, ఈ అవకాశాన్ని వినియోగించుకోవలసిందిగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. రవికుమార్ తెలియజేశారు.

# కోడిపందాల స్థావరాలపై దాడులు నిర్వహించిన పోలీసులు

**కనిగిరి : గాయత్రి వార్తలు:**



జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, కనిగిరి డిఎస్పి పి సాయి ఈశ్వర్ యశ్వంత్, కనిగిరి సీఐ షేక్ ఖాజావలి ఉత్తర్వుల మేరకు కనిగిరి ఎస్సై టి శ్రీరాంవారి సిబ్బందితో కలిసి ఉదయం 9 గంటల సమయంలో కనిగిరి మండలం తక్కెళ్ళపాడు గ్రామ శివారులో కోడిపందాలు ఆడుతున్న 8 మందిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 3,640/- నగదుని, రెండు పందెంకోళ్లను స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరుచునట్లు ఎస్సై తెలపడం అయినది

# ప్రైవేటు ట్రావెల్స్ ను తనిఖీ చేసిన పామూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం భీమా నాయక్





**పామూరు : గాయత్రి వార్తలు:** ప్రయాణికుల భద్రత దృష్ట్యా పామూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం భీమా నాయక్ శనివారం ప్రైవేట్ ట్రావెల్ పై ప్రత్యేక తనిఖీ నిర్వహించారు ఈ సందర్భంగా సిఐ ఎం భీమానాయక్ మాట్లాడుతూ నిబంధనలు పాటించని ప్రైవేట్ ట్రావెల్ పై చట్టపరమైన చర్యలు తప్పు అని హెచ్చరించారు ప్రమాద సమయాల్లో ప్రయాణీకులు సురక్షితంగా బయటపడటానికి అవసరమైన భద్రతా ఏర్పాట్లు బస్సులలో ఉన్నాయా లేదా అనే అంశంపై పోలీసులు ప్రధానంగా దృష్టి సారించారు. అత్యవసర సమయాల్లో సులభంగా తెరవడానికి వీలుండే అత్యవసర తలుపుల పనితీరును, అలాగే కిటికీల అద్దాలను బద్దలు కొట్టడానికి ఉపయోగించే గాజు బ్రేకర్లు ప్రతి బస్సులో అందుబాటులో ఉన్నాయా లేదా అని తనిఖీ చేశారు. లగేజ్ కంపార్ట్‌మెంట్లలో మండే పదార్థాలు లేదా చట్టవిరుద్ధ వస్తువులు ఏవైనా రవాణా అవుతున్నాయని జాగ్రత్తగా పరిశీలించారు. బస్సు యొక్క రిజిస్ట్రేషన్ పత్రాలు, ఫిట్‌నెస్ సర్టిఫికెట్, డ్రైవర్ లైసెన్స్ మరియు ఇతర అనుమతులను కూడా పరిశీలించడం జరిగింది.అగ్నిమాపక యంత్రాలు అందుబాటులో ఉంచుకోవాలని, గడువుముగిసిన అగ్నిమాపక పరికరాలను వినియోగించరాదని మరియు వాటిని ఉపయోగించే విధానము పూర్తీ స్థాయిలో తెలుసుకోవాలని డ్రైవర్స్ కు సూచించారు. తనిఖీల్లోడ్రైవర్లకు రవాణా శాఖ నిబంధనల ప్రకారం ఉంచుకోవాలన్నారు. అలాగే, వెంటనే ఆ లోపాలను సరిదిద్దుకోవాలని, లేనిపక్షంలో బస్సులను రోడ్లపై తిరగడానికి అనుమతించబోమని సిఐ భీమానాయక్ హెచ్చరించారు ఐ వాంట్ పామూరు ఎస్సై టి కిషోర్ బాబు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# స్కూల్ బస్సు కి తప్పిన పెను ప్రమాదంను

**కొండేపి : గాయత్రి వార్తలు:**



గత మూడు రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు కొండపి అనకర్లపూడి పూడి మధ్య అట్లేరు వాగు పక్కన రహదారి సరిగ్గా లేకపోవడంతో ప్రైవేటు స్కూల్ బస్ ఒక పక్కకు ఒరిగిపోవడం జరిగింది. బస్సులో దాదాపు 40 మంది విద్యార్థులు ఉండగా డ్రైవర్ చాకచక్యంతో స్పందించి పిల్లలను సురక్షితంగా బస్సు నుంచి కిందకి దించడంతో ఎవ్వరికి ఎలాంటి హాని జరగలేదు.

# ఘనంగా డాక్టర్ పెరుగు మురళి కృష్ణ నూతన గృహప్రవేశ వేడుకలు



**కనిగిరి : గాయత్రి వార్తలు:** ప్రముఖ డాక్టర్ మురళీకృష్ణ నూతన గృహప్రవేశ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు మొదటగా వేద పండితుల మంత్రోచ్ఛారణ ద్వారా అగ్నిగుండంలో హెూమం నిర్వహించడం జరిగింది తదుపరి వశిష్టవారులైన రమణాచార్యుల నియంత్రణలో డాక్టర్ పెరుగు మురళీకృష్ణ వారి సతీమణి హరిత వారిలో రమా సమేత సత్యనారాయణ స్వామి వ్రతం ద్వారా పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది డాక్టర్ పెరుగు మురళీకృష్ణ వారంటే కనిగిరి నియోజకవర్గ లెవెల్ లో తెలియని వారు ఉండరు వైద్య వృత్తి ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో మంచి దిట్ట వెలిగండ్ల మండలం వెద్దలచెరువు గ్రామానికి చెందిన మురళీకృష్ణ తల్లి పెరుగు తిరుపతమ్మ తిరుపతమ్మ సర్పంచిగా పదవి బాధ్యతలు నిర్వహించుచున్నది గ్రామ ప్రజలకు హితోదకంగా మెరుగైన సేవలు అందించడంలో ఘనసీయంగా చెప్పవచ్చును పేద ప్రజలంటే మురళీకృష్ణ కు అమిత మక్కువ వైద్య వృత్తితోపాటు తనకు తోచిన విధంగా తనకు తోచిన విధంగా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలనేది తన ముఖ్య ఉద్దేశం ఈ నూతన గృహప్రవేశ వేడుకల్లో వచ్చిన బంధువులను మిత్రులను విచారించుటలో దిబ్బమడుగు వెంకటేశ్వర్లు నాని ప్రముఖ పాత్ర వహించారు గృహప్రవేశ వేడుకల్లో కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫూర్ పెరుగు వెంకటేశ్వర్లు ప్రసాద్ శ్రీధర్ పి యోగేష్ కిరణ్మయి కానిస్టేబుల్ బాల గురవయ్య వార పెరుగు వెంకటేశ్వర్లు ప్రసాద్ శ్రీధర్ పి యోగేష్ కిరణ్మయి కానిస్టేబుల్ బాల గురవయ్య వారి సతీమణి మహేశ్వరి మాజీ డిసిఎంఎస్ చైర్మన్ బేరం వెంకటేశ్వరరెడ్డి ఏరువారిపల్లె వైసిపి నాయకులు బ్రహ్మారెడ్డి శ్రీను దాసరి మురళి డాక్టర్ నాయి రసూల్ చెనికల శీను తదితర బంధుమిత్రులు సత్యనారాయణ స్వామి వ్రతం వేడుకల్లో పూజలు నిర్వహించారు

# పారిశుద్ధ్య పనులను చేపట్టిన టిడిపి నేతలు



**కనిగిరి : గాయత్రి వార్తలు:** పట్టణంలో పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నట్లు తెలుగు యువత అధ్యక్షుడు అచ్చాల రవి అన్నారు. మున్సిపల్ కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డి ఆదేశాల మేరకు శనివారం కనిగిరి మున్సిపల్ పరిధిలోని ఏడవ వార్డు కొత్తూరు , బీసీ కాలనీలో తుఫాన్ కారణంగా గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు సైడ్ కాలవలు, డ్రైనేజీలు అస్తవ్యస్తంగా తయారవడంతో పారిశుద్ధ కార్మికుల చేత శుభ్రం చేయించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఇంటి పరిష్కారం శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అకాల వర్షాల కారణంగా సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని ప్రతిఒక్కరు వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ఇంట్లో వచ్చే చెత్తను సైడ్ కాలువలలో వేయవద్దన్నారు. ప్రతిరోజు తమ ఇంటికి ముందుకు వచ్చే పారిశుధ్య కార్మికులకు అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు పిల్లి కిరణ్ రెడ్డి, టిడిపి నాయకులు ఉండేల శ్రీనివాస్ రెడ్డి స్థానిక టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చెరువులను పరిశీలించిన మండల అభివృద్ధి అధికారి

**పొన్నలూరు : గాయత్రి వార్తలు:** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు పొన్నలూరు మండలంలోని ఇప్పగుంట ,పెద్ద వెంకన్న పాలెం గ్రామాలలో చెరువులను శనివారం మండల అభివృద్ధి అధికారి సుజాత, డిప్యూటీ తాసిల్దార్ స్రవంతి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం చెరువులలో నీటిమట్టాన్ని పరిశీలించడం జరిగిందన్నారు. చెరువుల వద్ద బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. చెరువు కట్టను పరిశీలించి ప్రతిష్టంగా ఉన్నాయని తెలిపారు. ఎప్పటికప్పుడు చెరువులను పరిశీలించి భద్రత ఏర్పాట్లు ఏర్పాటు చేయాలని ఇరిగేషన్ అధికారులకు తెలియజేశారు. కార్యక్రమములో పంచాయితీ సెక్రటరీ లు నారాయణ, భారతి, వెంకటేశ్వర నాయక్ , ఫీల్డ్ అసిస్టెంట్లు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

